సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 02 | సంచిక : 49 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | మంగళవారం | 03.06.2025













# ఆవిర్భావం అదిరింది

## వైభవంగా తెలంగాణ అవతరణ దినోత్సవం

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా వైభవంగా జరిగాయి. వరంగల్ జిల్లాలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే జనగామలో సోమవారం ఉదయం జరిగిన అవతరణ వేడుకల్లో ప్రభుత్వ విప్, అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చీఫ్ గెస్ట్ గా హాజరై జిల్లా ప్రగతిపై సందేశం ఇచ్చారు. ఇక సాయంత్రం నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, కలెక్టర్ రిజ్వాన్ బాషా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాలకుర్తిలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంత్రి పొంగులేటి ఆవిష్కరించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో జరిగిన వేడుకల్లో మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

- మన చౌరాస్తా, నెట్ వర్క్, వివరాలు లోపలి పేజీల్లో..



# పాలకుర్తిలో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ



**పాలకుర్తి, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకుర్తిలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో మొదటి నూతన తెలంగాణ తల్లి విగ్రహాన్ని తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. అనంతరం రెండవ విగ్రహాన్ని పాలకుర్తిలో ఆవిష్కరించడం విశేషంగా నిలిచింది. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సాంస్కృతికంగా, రాజకీయంగా ఎంతో గొప్పదైన చరిత్ర కలిగినది అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం మన జాతి ఆకాంక్షలకు, మన భవిష్యత్తుకు ఒక స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. పాలకుర్తిలో ఈ విగ్రహం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.







# అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు

- భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి
- రెండో విడత లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :**

అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సాయి రామ్ ఫంక్షన్ హాల్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్, ఆర్డీఓ గోపీరామ్, గృహ నిర్మాణ పీడీ మాతృ నాయక్, డీఏఓ రామారావు నాయక్, ఆర్టీఏ సభ్యుడు చిలువేరు అభి గౌడ్, తహసీల్దార్ హుస్సేన్‌తో కలిసి ఎంపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కిరణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శుభదినాన ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించండం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి నిరుపేదకు ఇల్లు రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. నిజమైన పేదలకు మాత్రమే ఈ ఇందిరమ్మ ఇళ్లను అందించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేదల సంక్షేమానికి పాటుపడాలన్నారు. ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని తెలిపారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గాల వారీగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను ఇవ్వడం జరుగుతుందని, జనగామ నియోజకవర్గానికి సంబంధించి మొదటి విడతలో 272 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరవ్వగా 170 మంది అర్హులు బేస్మెంట్ స్థాయిలో నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. మరికొందరు పైకప్పు స్థాయి వరకు, గోడలు, కిటికీలు, తలుపుల వరకు నిర్మాణాలు పూర్తి చేశారన్నారు. ప్రతి దశలో లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమ అవుతుందని వెల్లడించారు. ఈ పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తదనంతరం అర్హులైన 110 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా పలువురు రైతులకు వరి, పెసర విత్తనాల సంచులను అందించారు. అంతకుముందు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పాటలకు చేసిన నృత్యాలు వీక్షకులను ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఈఓ భోజన్న, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, మత్స్య శాఖ అధికారి రాణా ప్రతాప్, జీసీడీఓ గౌసియా బేగం, ఆర్ఐ అన్వేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేమళ్ల సత్యనారాయణరెడ్డి, కంచ రాములు, ఎర్రమళ్ల సుధాకర్, నూకల బాల్‌రెడ్డి, జాయ మల్లేశ్, వేముల మల్లేశ్, వివిధ మండలాల ఎంపీడీవోలు, ఇతర అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.





# 'గూడు' గోడు!

- ఎంపీ చామల కాళ్లు మొక్కిన దివ్యాంగుడు

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :**



'అర్హులైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తాం..' అంటూ ప్రజాప్రతినిధులు, అధికారులు ఓ వైపు చెబుతున్నా.. మరో వైపు అర్హులకు అన్యాయం జరుతుందని కొందరు ఆరోపణలు చేస్తున్నారు. ఇందుకు సోమవారం జనగామలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీలో జరిగిన ఈ ఘటన ఉదాహరణగా చెప్పవచ్చు. జిల్లాలోని నర్మెట మండలం కన్నెబోయినగూడెంకు చెందిన భూక్య నీలమ్మ, ఆంజనేయులుకు నర్సింహా (దివ్యాంగుడు) అనే కుమారుడు ఉన్నాడు. నీలమ్మ భర్త చనిపోవడంతో కుమారుడిని పోషించుకుంటూ రేకుల ఇంటిలో జీవనం సాగిస్తోంది. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకుంది. ప్రభుత్వం నుంచి వచ్చిన లిస్ట్ లో ఆమె పేరున్నా.. అధికారులు ఎంపిక చేసిన జాబితాలో ఆమె పేరు లేకపోవడంతో కుమారుడు నర్సింహా అవాక్కయ్యాడు. ఈ క్రమంలో కొన్ని రోజుల కింద గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ స్థానిక ఎంపీడీవోకు రెఫర్ చేశారు. ఆయన స్పందించకపోవడంతో సోమవారం నిర్వహించిన మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి నర్సింహ వచ్చిన ఎంపీ చామల కిరణ్కుమార్ రెడ్డికి తన 'గూడు' గోడు వెళ్లబోసుకున్నాడు. అతడిని చూసి చలించిన చామల ఆ దివ్యాంగుడితో అలాగే మెట్లపై కూర్చుని మాట్లాడి సమస్యను తెలుసుకున్నారు. దీంతో భావోద్వేగం చెందిన అతడు ఎంపీ కాళ్లు మొక్కడు. వెంటనే అక్కడే ఉన్న కలెక్టర్‌తో బాధితుడికి న్యాయం చేయాలని ఎంపీ ఆదేశించారు. అలాగే సదరు బాధితుడు దివ్యాంగుడు కావడంలో అతడికి సాయం అందించాలని పక్కనే ఉన్న కాంగ్రెస్ నేత నూకల బాల్‌రెడ్డి సూచించారు.



# పేదల కలలు నెరవేరుస్తాం..

■ **రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి**

**పాలకుర్తి, మన చౌరాస్తా :** పేద ప్రజల కలలు సాకారం చేసేందుకు తమ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తున్నదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన పాలకుర్తిలో స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డితో విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం చేపట్టిన పనులు కొనసాగిస్తూనే, పేదలకోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టామన్నారు. ధరణి స్థానంలో భూభారతి చట్టం తీసుకురావడం జరిగిందని భూభారతి తో ప్రతీ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ముందుగా తెలంగాణ రాష్ట్రంలో నాలుగు జిల్లాలలోని 4 మండలాలను పైలట్ ప్రాజెక్టు గా తీసుకోవడం జరిగిందని, తదనంతరం 28 జిల్లాలలోని 28 మండలాలను తీసుకోవడం జరిగిందన్నారు. నేటి నుంచి 20వ తేదీ వరకు 18రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. సాధ్యమైనంత వరకు ప్రతీ గ్రామంలో అధికారులు సమస్యలను, ఆగస్టు 15నాటికి పరిష్కరించనున్నట్లు చెప్పారు. ఇక ఐదు సంవత్సరాల్లో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఒకటిన్నర సంవత్సరంలోనే 4.5 లక్షల ఇళ్లు మంజూరు చేసినట్టు చెప్పారు. 17 లక్షల మందిని రేషన్ కార్డులలో కొత్తగా నమోదు చేశామని, కొత్త రేషన్ కార్డులు త్వరలోనే మంజూరు చేస్తామన్నారు. యువతకు 58 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామన్నారు. సన్న రకం వడ్లకు 500 రూపాయలు బోనస్ గా ఇచ్చామన్నారు. రాజీవ్ యువ వికాస కార్యక్రమం సమగ్రంగా పరిశీలన చేసి అర్హులైన వారికి ఇవ్వాలని కొంత సమయాన్ని తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యం

- **ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**
- **వైభవంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు**



**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబుతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఆ తరువాత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ.. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా ప్రగతిపై సందేశాన్నిచ్చారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లో పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా అభివృద్ధి, పారదర్శక సుపరిపాలన వంటి కీలక అంశాలే లక్ష్యంగా అధిక ప్రాధాన్యతతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇళ్లు, మహిళల పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా శక్తి క్యాంటీన్ లతో మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రైతు రుణమాఫీని చేపట్టి, రైతులకు భరోసా కల్పించామన్నారు. సన్నబియ్యం పంపిణీతో నిరుపేదలు ఆత్మగౌరవంతో జీవించేందుకు అండగా నిలుస్తోందని వెల్లడించారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే తెలంగాణ రాష్ట్ర సాధన గేయాలకు కేజీబీవీ విద్యార్థులు చేసిన నర్తనలు వీక్షకులను అలరించాయి. అనంతరం ఈ వేడుకల సందర్భంగా మే 31వ తేదీ నుంచి జూన్ 1వ తేదీ వరకు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో విజేతలకు మెడల్స్ తో పాటు కప్పులను అందజేశారు. అలాగే సీఎం కప్ 2024లో భాగంగా నిర్వహించిన పోటీల్లో రాష్ట్రస్థాయికి వెళ్లి అక్కడ చక్కటి ప్రతిభ కనబరిచి, గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడళ్లను సాధించిన క్రీడాకారులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుకరించారు. తర్వాత వ్యవసాయ శాఖకు సంబంధించి పలువురు రైతులకు విత్తనాల సంచులను అందజేశారు. అదే విధంగా జిల్లాలో గల 707 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజ్ కింద రూ. 60 కోట్ల 90 లక్షల చెక్కును మహిళలకు అందించారు. కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.







## సోమేశ్వరుడికి బంగారు నాగాభరణం

**రూ. 24 లక్షల విలువైన 449 బంగారంతో తయారీ**

**పాలకుర్తి, మన చౌరాస్తా :** స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి వారికి ఓ అజ్ఞాత భక్తుడు బంగారు నాగాభరణం సమర్పించినట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. సోమవారం అజ్ఞాత భక్తులు సోమేశ్వర స్వామి దర్శించుకొని రూ. 24 లక్షల విలువైన 449 గ్రాముల బంగారు నాగాభరణం స్వామివారి ప్రాణ మట్టంపై అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆలయ మహా మండపంలో ఆలయ ఈవో సల్వాది మోహన్ కు అందజేశారు. భక్తుడిని ఈవో, అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించారు.




## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

**జనగామ, మన చౌరాస్తా :** అబుదాబి(యూఏఈ)లో ఇండియా ఎంబసీ వేదికగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్అబుదాబి ఆధ్వర్యంలో సాగిన ఈ వేడుక తెలంగాణ రాష్ట్ర గౌరవాన్ని, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ వేడుకకు ప్రేంచంద్ ముఖ్య అతిథిగా హాజరు కాగా గౌరవ అతిథులుగా కుమారి ఆయుషి సుతారియా, సెకండ్ సెక్రటరీ (పొలిటికల్) పాల్గొన్నారు. ఈ వేడుకల్లో తెలంగాణ బాలికలు, మహిళలు శాస్త్రీయ నృత్యాలు, జానపద నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సహకారంతో ధరావత్ రాజ్‌కుమార్ నేతృత్వంలో వచ్చిన ప్రతినిధి బృందం పేరిణి శివ తాండవం, గుస్సాడి నృత్యం, పోతరాజు, ఇతర సంప్రదాయ నృత్యాలు ప్రదర్శించారు. ప్రత్యేకంగా, తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు పావని, అర్చన, లక్ష్మి తమ కృషితో తెలంగాణ కళా సంపదను ప్రతిబింబించే చిత్ర ప్రదర్శన వేడుకలకు మరింత ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్, ఎంబసీ అధికారులను ప్రత్యేకంగా సన్మానించింది. ఈ వేడుక అబూదాబిలో నివసిస్తున్న తెలంగాణ ప్రజలకు చిరస్థాయిగా నిలిచిపోవాల్సిన జ్ఞాపకంగా మారిందని అసోసియేషన్ కార్య నిర్వాహకుడు రాజా శ్రీనివాస రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ కళాకారుల బృందాన్ని పంపడంలో ముఖ్య పాత్ర వహించిన సాంస్కృతిక శాఖ సంచాలకులు డా.మామిడి హరికృష్ణకి తెలంగాణ ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది.

# యోగ సాధన ప్రతి ఒక్కరికీ అవసరం



**చిట్యాల, మన చౌరాస్తా :** నిత్య యోగ సాధన ప్రతి ఒక్కరికి అవసరమని, అందుకు దినచర్యలో ఒక గంట సమయం ఆరోగ్యానికి సమకూర్చుకోవాలని చిట్యాల మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను అన్నారు. 11వ యోగ మాసోత్సవాల్లో భాగంగా సోమవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆయుస్ డిపార్ట్మెంట్ చిట్యాల హోమియో డిస్పెన్సరీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా మాస ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన యోగ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. శారీరకంగా మానసికంగా ఆనందంగా ఉండాలంటే యోగ ఎంతో అవసరమని, యోగా సాధన, ధ్యానం చేయడం ద్వారా అనేక రోగాల నుంచి దూరంగా ఉండవచ్చు అని అన్నారు. ఆయుష్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో తమ కార్యాలయంలో సిబ్బందిచే యోగా శిక్షణ చేయించడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నూజహత్ ఫాతిమా, చిట్యాల ఆయుష్ హోమియో డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ తయ్యాబా కౌసర్, సీనియర్ యోగ ఇన్స్పెక్టర్ కె.భజరంగ్ ప్రసాద్, వైష్ణవి, ఫార్మసిస్ట్ సరిత, మున్సిపల్ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# చేర్యాల పీఎస్‌లో ఆవిర్భావ వేడుకలు

**చేర్యాల, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం చేర్యాల పీఎస్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో సీఐ ఎల్.శ్రీను జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై నిరేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# స్టేషన్‌ఘన్‌పూర్ అభివృద్ధే నా ఎజెండా

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** స్టేషన్‌ఘన్‌పూర్ అభివృద్ధికి తాను నిరంతరం శ్రమిస్తానని, నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుపుతానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని శివునిపల్లిలోని సిరిపురం గార్డెన్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, ఎమ్మెల్యే కడియం ముఖ్య అతిథులుగా పాల్గొని తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాల సమర్పించి నమస్కరించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ నియోజక వర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని, అందుకు నిరంతరం శ్రామిస్తానన్నారు. రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మంజూరు అయ్యాయని, ఒక్కొక్క ఇంటికి ఐదు లక్షల చొప్పున సుమారు రూ.175 కోట్లు ఖర్చవుతుందన్నారు. అవినీతికి తావులేకుండా పారదర్శకంగా అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. తదనంతరం సాంస్కృతి కార్యక్రమాలలో చాగల్లు జడ్పీ హైస్కూల్, కేజీబీవీ, జనగామ కూచిపూడి కళాక్షేత్రం విద్యార్థినుల నృత్యాలు ప్రేక్షకులను అలరింపజేశాయి. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు శాసనసభ్యులు చేతుల మీదుగా రూ.8.40 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 39 మంది రైతులకు విత్తనాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ డీఎస్ వెంకన్న, డీఆర్డీవో వసంత, డీపీవో స్వరూప, మున్సిపల్ కమిషనర్ రవీందర్, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఫ్లోరెన్స్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, చిల్పూర్ గుట్ట చైర్మన్ శ్రీధర్, మార్కెట్ వైస్ చైర్మన్ ఐలయ్య, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అవతరణ వేడుకలు

**చేర్యాల, మన చౌరాస్తా :** తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా చేర్యాల పట్టణంలో తెలంగాణ తల్లికి పూలమాలవేసి రాష్ట్ర నాయకులు బాల నరసయ్య, జిల్లా రైతుబంధు నాయకులు అంకుగారి శ్రీధర్ రెడ్డితో కలిసి, చేర్యాల పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం రాష్ట్ర జిల్లా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సాధించిన అపర భగీరథుడు కేసీఆర్ అని, సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణ మార్చేందుకు కృషి చేరని కొనియాడారు. పది సంవత్సరాల కాలంలో సబ్బండ జాతులకు అభివృద్ధి ఫలాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వైస్ నిమ్మ రాజీవ్ రెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పుర్మ వెంకటరెడ్డి, చేర్యాల టౌన్ సెక్రెటరీ బురగోని తిరుపతి గౌడ్, వార్డ్ ఇంచార్జీలు మంచాల కొండయ్య, పచ్చి మడ్ల సిద్ధిరాములు గౌడ్, శివ గారి అంజయ్య, నాయకులు ఎండి ఇక్బాల్, బిరెడ్డి ఇన్నారెడ్డి, ఆరోగ్య రెడ్డి, రాళ్ల బండి పరిపూర్ణం, యాట బిక్షపతి, ఎలిసా, కామల్ల అనిల్, ఔషర్ల కిషోర్, ఎరుపుల మహేష్, కే రవీందర్ రావు, భూమిగారి రాజేందర్, బుడిగే శ్రీనుగౌడ్, పచ్చి మడ్ల బాచి గౌడ్, నర్రా ఐలయ్య, ఔషర్ల వెంకటేశం, బంగారుగళ్ళ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ మార్కెట్‌లో జెండా ఆవిష్కరణ



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి నరేందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు (శివ), ఏఎంసీ డైరెక్టర్లు బన్సీ నాయక్, బుట్ రెడ్డి శ్రీలత రెడ్డి, పర్శ సిద్దేశ్, నామాల శ్రీనివాస్ , ఏఎంసీ సూపర్‌వైజర్ బొట్ల శ్రీనివాస్, ఆడ్తి దారుల సంఘం అధ్యక్షుడు మాశెట్టి వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రకాష్ యాదవ్, ఆడ్తి దారులు కృష్ణారెడ్డి, ఉపేందర్, నాయకులు భాస్కర్ రెడ్డి, రఘు గౌడ్, ప్రభాకర్, ఖరీదుదారులు, హమాలీలు, దడువాయి, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.





# విద్యార్థులు అన్నిరంగాల్లో ముందుండాలి

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో ముందుండాలని శ్రీచంద్రకళా నిలయం నిర్వాహకులు పేరుని సంతోష్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైటెక్ సిటీ శిల్పారామంలో నిర్వహించిన వేడులకల్లో జనగామ జిల్లా బచ్చన్నపేట మండలానికి చెందిన చిన్నారులు రష్మిక, నిత్యశ్రీ, సహస్ర, శిరీష, దీక్షిత, బహిష్ణవి, జోష్ణ, అక్షయ పాల్గొన్నారు.




S COMPLEX JANGAON
ELEBRATIONS -2025




PHOTO GALLERY
WALL OF FAME















